అమరజీవి త్యాగం అజరామరం

సత్తెనపల్లి/అచ్చంపేట: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు చెప్పారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం నిర్వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివ ప్రసాద్, నాయకులు అవ్వారు శ్రీనివాసరావు, సహారా మౌలాలి, సెగ్గెం వెంకటే శ్వర్లు, కూకుట్ల శ్రీను, బచ్చు మనోహర్, దేవరశెట్టి రవికుమార్, గుజ్జర్లపూడి సతీష్, లోకా మాధవ, బండి.మల్లికార్జు న్‌రెడ్డి, తుమ్మల వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములకు నివాళి అర్పిస్తున్న దృశ్యం


నకరికల్లులో..


సత్తెనపల్లి గాంధీచౌక్‌లో


ముప్పాళ్ళలో..


సత్తెనపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో..

- పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం నిర్వహించారు. పొట్టి శ్రీరాములుతోపాటు జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఆత్మకూరు వెంకట హరే రామ చెంచయ్య, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ఆర్యవైశ్య సంఘ నాయకులు శింగిరి మధుసూదన్‌రావు, కొత్తూరు విశ్వేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, దేవతి సుబ్బా రావు(మెమంటో), రెడ్డి సురేష్, రెడ్డి శ్రీనివాసరావు, కూరపాటి.శంకర్, గోంట్ల శంకరయ్య, కొల్లిపాకుల సుబ్బారావు, కూనాగు.బుజ్జి, జాలయ్య, తదితరులు పాల్గొన్నారు.
- సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో పొట్టిశ్రీరాములు జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రఘుపతి, ఏఎస్‌ఐ రవి కుమార్ పాల్గొన్నారు.
- పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం నిర్వహించారు కార్యక్రమంలో తహశీల్దార్ కె.నగేష్, సూపరింటెంట్ రాజేంద్రప్రసాద్, ఏఎస్‌ఓ శివబాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.
- ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షుడు, అబ్దుల్ కలాం చేయూత వ్యవస్థాపకుడు వెలుగురి శరత్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీచౌక్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య పేద మహిళ చీమకుర్తి లక్ష్మికి హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వెంకట నాగ ప్రసాద్ ఆర్థిక సాయంతో వెట్ గ్రైండర్ అందించారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ఆర్య వైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు శింగరి మధుసూదనరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు దేవతి సుబ్బారావు, కొత్తూరి విశ్వేశ్వర రావు, రెడ్డి శ్రీనివాసరావు, నాయకులు కూకుట్ల శ్రీనివాస రావు, సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ, వాసవీ సేవా సమితి అధ్యక్షుడు దేవరశెట్టి రవికుమార్, ఆవోపా పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- వైఎస్సార్ సీపీ అచ్చంపేట మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంత్యుత్సవం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సుంకర శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కంబాల వీరబాబు, ఉప ఎంపీపీ గంగసాని బాబు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, ఆర్యవైశ్య నాయకులు ఆలపాటి కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.
- ముప్పాళ్ళ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి తహసీల్దార్ ఎం.భవానిశంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.జె.ఎం.రామలింగారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలోనూ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదు, ఇన్‌చార్జ్ ఆర్‌ఐ కపిల్‌దేవ్, ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు ఏవీఎస్ రంగనాయకులు, గ్రంధి వీరకుమార్, నరసింహారావు, ఎస్.జగన్, అడ్డగిరి రామారావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- నకరికల్లు తహసీల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం తహసీల్దార్ ఎస్. సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో చౌత్రాసెంటర్‌లో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు జూలకంటి సతీష్, చిన్ని ప్రసన్న, కోట శ్రీనివాసరావు, మైలవరపు రామకోటేశ్వరరావు, జవ్వాజి సుబ్బయ్య, లఘువరపు జగ్గయ్య, ఏచూరి గణేష్, సాలన సాయి పాల్గొన్నారు.

క్లుప్తంగా

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సత్తెనపల్లి: మండలంలోని నందిగామ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల (బాలురు) పాఠశాలలో ఐదవ తరగతిలోకి ప్రవేశం పొందడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఓ జాన్సన్ గురువారం తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు సీటు పొందుటకు అర్హులని వివరించారు. ఈ నెల 24వ తేదీలోపు ఆన్‌లైన్‌లో లేదా గురుకుల పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. దరఖాస్తుకు విద్యార్థి ఆధార్, రెండు ఫొటోలు జతపరచాలని పేర్కొన్నారు. వివరాలకు 93478 82546, 86881 74517 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

సత్తెనపల్లి: పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్‌లో మరమ్మతుల దృష్ట్యా ఈ నెల 17న పట్టణంలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ గురువారం తెలిపారు. పట్టణంలోని 11 నుంచి 24 వార్డులు అనగా వెంగళరెడ్డి నగర్, పార్క్ ఏరియా, రఘురామ్‌నగర్, రాజులకాలనీ, బోయకాలనీ, వడ్డవల్లి, శాస్త్రినగర్, మున్సిపల్ ఏరియా, కొత్తపేట, సాలిపేట, యానాది కాలనీ, నాగన్న కుంట, ఓల్డ్ లైన్ ప్రాంతాలకు నీటి సరఫరా ఉండబోదని వివరించారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



సత్తెనపల్లి: చదువంటే పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, మార్కులే కాదని, సామాజిక పరిస్థితులు, పర్యావరణ స్పృహ, సాంకేతిక నైపుణ్యం, కళా దృష్టి, మానవీయ విలువలపైనా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు చెప్పారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ.శ్రీనివాసరావు, పట్టణ ఎస్‌ఐ రఘుపతి, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల సీఈవో సన్నీ, ప్రిన్సిపల్ డీవీ కృష్ణకుమారి, ఇన్‌చార్జి టి.విజయ్, కె.కిరణ్, ఎస్.కిరణ్, సైదాబి, నీలిమ, పీఈటీలు కె.కిరణ్, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కాశీం షరీఫ్



పెదకూరపాడు: పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా మండలంలోని లగడపాడు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ కాశీం షరీఫ్ నియమితులయ్యారు. గురువారం నియామకపత్రం ఆయనకు అందింది. ఈ సందర్భంగా కాశీం షరీఫ్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.

ఇంటర్ పరీక్షలకు 54 మంది గైర్హాజరు

సత్తెనపల్లి: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు గురువారం 54 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాల్లో రెండో రోజు జరిగిన సెకండ్ లాంగ్వేజి తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత పరీక్షలకు 1,244 మంది హాజరు కావాల్సి ఉండగా 1,190 మంది హాజరయ్యారు. 54 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శాంతాకుమారి, డీవైఈఓ నీలావతి పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ చేసిన డీఎస్పీ

శావల్యాపురం: మండలంలోని పోట్లూరుగ్రామంలో కులం పేరుతో దూషించి కొట్టిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసు పోలీసులు నమోదు చేసిన నేపథ్యంలో నరసరావుపేట డీఎస్పీ సి.విజయ్ భాస్కరరావు గురువారం విచారణ చేశారు. గ్రామసచివాలయంలో డిజటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముట్లూరి మణిరత్నంపై అదే గ్రామానికి చెందిన గాలి వెంకటేశ్వర్లు, గాలి శ్రీనివాసరావు ఇరువురు వ్యక్తులు కులంలో దూషించినట్లు ఫిర్యాదు అందింది. ఈసందర్భంగా డీఎస్పీ సారథ్యంలో విచారణ చేపట్టగా పోట్లూరు గ్రామ సచివాలయంలో ఫిర్యాదు దారుడు ముట్లూరి మణిరత్నం, ఆరోగ్య కార్యకర్త, గ్రామసచివాలయ మహిళా పోలీసులను విచారణ చేసి చెప్పిన అంశాలను పోలీసులు వీడియో తీశారు. అనంతరం డీఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసులు 48 కేసులు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంక పరచటంతో పాటు కులం పేరుతో దూషించి కొట్టినందుకు గాను ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆయనతో పాటు ఎస్సై గల్లా రవికృష్ణ పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఇరుకుపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్




ఇరుకుపాలెంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యసిబ్బంది : పెదమక్కెనలో..

ఇరుకుపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు జయకృష్ణ, సూర్యప్రకాశరావు పాల్గొని 62 మందికి వైద్యసేవలందించారు. పాఠశాలలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పీటర్‌డానియేన్, చంద్రశేఖర్, డీఈఓ రవితేజ, ఎమ్‌ఎల్‌హెచ్‌పీ శిరీష, ఏఎన్‌ఎమ్ శాంతకుమారి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదమక్కెనలో..

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.ప్రదీప్ 104 వాహనంలో సిబ్బందితో వెళ్లి గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటి నుంచి రాలేని రోగుల వద్దకే వెళ్లి సేవలందించారు. పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షలు చేసి వైద్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వి.సీతారావమ్మ, హెచ్‌వి జె.సంపూర్ణా దేవి, ఎంపీహెచ్ఏ సీహెచ్.భాగ్యలక్ష్మీ, ఎమ్‌ఎల్‌హెచ్‌పీ బి.రత్న, ఆశా కార్య కర్తలు కె.మరియమ్మ, టీ.పద్మ, కె.స్వరూపారాణి పాల్గొన్నారు.

దేవరంపాడులో పశువైద్యశిబిరం


పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పశువైద్య సహాయ సంచాలకులు, సర్పంచ్

రాజుపాలెం: దేవరంపాడులో పశువైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. శిబిరంలో ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జి.వీరయ్య, డాక్టర్ కంచుపాటి నాగేశ్వరరావు 44 గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనంతరం రైతులకు సర్పంచ్ పత్తిపాటి దీనమ్మకోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ జి.వీరయ్య మాట్లాడుతూ గేదెలలో ఎద లక్షణాలను గుర్తించడం, కృత్రిమ గర్భాధారణ, మూడు నెలల తరువాత చూడి పరీక్షలు చేయించడం తదితర అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం దూడలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవరంపాడు దేవస్థానం కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, పశు వైద్య సిబ్బంది సాంబయ్య, జీవన్‌రెడ్డి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతుల ఆందోళన

వాతావరణ మార్పులతో ఉరుకులుపరుగులు


కల్లాల్లో ఆరబెట్టిన మిరప పంటపై పట్టాలు కప్పుతున్న రైతులు


దమ్మాలపాడులో..


అమరావతి మండలంలో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి పంట

క్రోసూరు/ముప్పాళ్ల/అమరావతి: వాతావరణశాఖ హెచ్చరికలతోపాటు ఆకాశం మేఘావృతం కావడంతో మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడితే కల్లాల్లో ఆరబెట్టిన పంట తడిచిపోతుందని దానిని కాపాడుకునేందుకు పరదాలు కప్పుతున్నారు. క్రోసూరు మండలంలో ఈ ఏడాది సుమారు ఏడు వేల హెక్టార్లలో మిర్చి సాగైంది. ఇప్పటికే కొంత మేర మార్కెట్లో విక్రయించినా, ఇంకా దిగుబడి చాలా రావాల్సి ఉందని రైతులు చెబుతున్నారు. మరోవైపు చాలా పంట కలాల్లో ఆరబోసినట్టు పేర్కొంటున్నారు. ఈ దశలో వర్షాలు పడితే నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముప్పాళ్ల, అమరావతి మండలాల్లోనూ మిర్చి రైతులు పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

ఏరియా వైద్యశాలకు రూ.50 వేల కళ్లజోళ్లు



సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా వైద్యశాలకు అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం దాతల సహకారంతో రూ.50 వేల విలువైన నల్ల కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్త రామకృష్ణ మాట్లాడుతూ త్వరలో ఆస్పత్రిలో కంటి ఆపరేషన్లు ప్రారంభమవుతాయని చెప్పారు. అందుకే కళ్లజోళ్ల అవసరాన్ని గుర్తించి తాను అడగగానే గీతా మల్టీస్పెషాల్టీ వైద్యశాల వైద్యురాలు గీతాహసంతి ఈ కళ్ళజోళ్ళు అందించారని వివరించారు. అలాగే ఫిజియోథెరపీ భాగంలో కొత్త పరికరాలను తాను ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు, ఆర్‌ఎంవో శోభారాణి, డాక్టర్ లక్ష్మణరావు, బయో మెడికల్ ఇంజనీర్ చంద్ర, ఫిజియోథెరపీ ట్రైనర్ జీవన్ జ్యోతి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ స్టౌ అందజేత



అచ్చంపేట: స్థానిక శ్రీతుమ్మేపల్లి శ్రీరాములు జిల్లా పరిషత్ హైస్కూలులో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన రూ.7,000 విలువచేసే డబుల్ బర్నర్ గ్యాస్ స్టౌని స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారు గురువారం హెచ్‌ఎం లక్ష్మీనారాయణకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహ హస్తాలు కో-ఆర్డినేటర్ తాయి కరిముల్లాబాబు, పూర్వ విద్యార్థుల కమిటీ కార్యదర్శి పాపిరెడ్డి, వీరవల్లి కిషోర్ బాబు, సురేష్‌కుమార్, గుంజి రవి పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



అచ్చంపేట: మాదిపాడు పరిధిలోని అడవిలో స్వయంభుగా వెలసిన సత్తెమ్మ తల్లి ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తెమ్మ తల్లి, సత్యదేవుళ్ల కల్యాణ మహోత్సవాన్ని ఈనెల 1న నిర్వహించామని, 16 రోజుల పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు, తొమ్మిది రకాల పూజాద్రవ్యాలతో అభిషేకాలు చేసినట్లు నిర్వాహకులు యర్రంశెట్టి శ్రీనివాసరావు, సత్యవతి దంపతులు తెలిపారు. అమ్మవారికి కొత్త వస్త్రాలు సమర్పించి, పొంగళ్లు పొంగించి నివేదనలు చేసినట్లు చెప్పారు. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ-పంట నమోదు డేటా ప్రదర్శన



అచ్చంపేట: మండలంలోని చల్లగరిగలోని రైతు భరోసా కేంద్రంలో గురువారం ఈ-పంట నమోదు డేటాను ప్రదర్శించారు. ఏవో షేక్ సుగుణాబేగం మాట్లాడుతూ సామాజిక తనిఖీ నిమిత్తం ప్రతి రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసిన ఈ-పంట నమోదు వివరాలను ప్రదర్శనకు ఉంచినట్లు చెప్పారు. జాబితాల్లో ఏమైనా తప్పులుంటే రైతు భరోసా సిబ్బందితో సరిచేయించుకోవాలని పేర్కొన్నారు. ఎవరైనా రైతులు ఈ-క్రాప్ చేయించుకోనట్టయితే వెంటనే చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుత రబీ సీజన్‌లో మండలంలో 841 ఎకరాలలో పండించిన పంటలను ఈ-క్రాప్ నమోదు చేసినట్లు చెప్పారు. ప్రతి రైతు పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

ఏఎంసీ చైర్మన్ బాబూరావుకు సత్కారం



సత్తెనపల్లి: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన పెండెం బాబూరావును సత్తెనపల్లి మండలం గర్నెపూడి సర్పంచ్ గుగ్గిలం అంకమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు బిళ్ళా రవి ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అన్నెం తిరుపతిరెడ్డి, కాశీమాల విజయ్, కాశీమాల సునీల్, బిళ్ళా ఏసోబు, కాశీమాల రాజేష్, తురిమెల్ల డేవిడ్, కాశీమాల మరియదాస్, పురం ఆదాం, పురం సుధాకర్, పురం సలోమాను పాల్గొన్నారు.

నేడు దేచవరం ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల

నకరికల్లు: మండలంలోని దేచవరంలో వేంచేసిన శ్రీప్రసన్నాంజనేయస్వామి వార్షిక తిరునాళ్ల శుక్రవారం నిర్వహించనున్నట్లు అర్చకులు ఎల్.వెంకట కృష్ణమాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు గురువారం తెలిపారు. 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ చేయనున్నట్లు వెల్లడించారు. భక్తసంఘం ఆధ్వర్యంలో విశేష సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీకి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- పార్టీలో చేరిన ముస్లింలు


ముస్లిం సోదరులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలుకుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: అన్నివర్గాల ప్రజల నుంచి వైఎస్సార్ సీపీకి విశేష ఆదరణ లభిస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. అచ్చంపేటకు చెందిన ముస్లిం, మైనారిటీ వర్గాలవారు టీడీపీని వదిలి బుధవారం రాత్రి ఉప సర్పంచ్ షేక్ జాని, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ సుభాని, జిల్లా బీసీ సేన కన్వీనర్ బీరువాల జాని, కమల్‌సైదా,షేక్ నాగులు తదితరుల ఆధ్వర్యంలో గుంటూరు తరలివెళ్లి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. తామంతా టీడీపీలో ఉన్నప్పటికీ పార్టీ భేదం చూపకుండా తాము అడగకుండానే సంక్షేమ పథకాలను తమ ఇంటి వద్దకే పంపారని ఆనందం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో షేక్ సత్తార్, షేక్ జాని, షేక్ హుస్సేన్‌సా, షేక్ మహబూబ్‌సుభానీతో పాటు సుమారు 40 మంది వరకు ముస్లింలు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ పెంపునకు ఫ్లాష్‌మాబ్



పట్టణంలో ఫ్లాష్ మాబ్ నిర్వహిస్తున్న ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

సత్తెనపల్లి: విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించేందుకు ఫ్లాష్ మాబ్ దోహదపడుతుందని నరసరావుపేట ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు చెప్పారు. ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని చెక్ పోస్ట్ సెంటర్, తాలూకా సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరిగే లైంగికదాడులను అరికట్టాలని, బాలికల చదువులు మధ్యలోనే ఆగిపోకుండా చూడాలని సందేశాత్మకంగా ఫ్లాష్ మాబ్ ద్వారా ప్రదర్శించినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ షేక్ మొహిద్దిన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, హెచ్‌ఆర్ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఇర్లపాడులో పర్యటించిన కలెక్టర్

నాదెండ్ల: ఇర్లపాడు కేంద్రియ విద్యాలయానికి కేటాయించిన భూమిని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ గురువారం సందర్శించారు. సర్వే నెంబరు 431లోని సబ్ డివిజన్‌లో య.16.64సెంట్లు భూమి ఉండగా, ఇందులో య.10.11 సెంట్ల భూమిని గతంలో పంచాయతీ తీర్మానం చేసి కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి స్థానిక రెవెన్యూ అధికారులు అంగీకార పత్రాలు ఇచ్చారు. దీనిలో సుమారు య.1.90 సెంట్లు భూమిపై ఓ రైతు కోర్టును ఆశ్రయించగా ఇటీవల కోర్టు కేంద్రియ విద్యాలయానికి అనుకూలంగా తీర్పునిచ్చింది. అయితే ఈ భూమిని ఆనుకుని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి 300 ప్లాట్లతో ప్రైవేటు లేఔట్ వేశాడు. ఈ లేఔట్‌లోకి వెళ్లాలంటే కేంద్రియ విద్యాలయానికి కేటాయించిన భూమి మీదుగానే వెళ్లాల్సి ఉంది. రియల్‌ఎస్టేట్ వ్యాపారి తమ ప్లాట్లకు దారి కావాలంటూ కలెక్టర్‌కు అర్జీ అందించాడు. అదీగాక విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరాడు. కేంద్రీయ విద్యాలయ చైర్మన్ హోదాలో కలెక్టర్ శివశంకర్ భూములను పరిశీలించి స్థానిక అధికారులతో మాట్లాడారు. వచ్చే సోమవారం నాటికి అన్ని వివరాలతో కలెక్టరేట్‌కు హాజరు కావాలని ఆదేశించారు.